సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 7 । జనవరి । 2024



నిత్యాన్నదానానికి విరాళం


తొండంగి: అన్నవరం సత్యదేవుని సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్టుకు ఆచంట వెంకట సూర్యానాగేశ్వరరావు (తుని) శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



బాలబాలాజీ సన్నిధిలో..

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారి నిత్యాన్నదానం ట్రస్టుకు తాడేపల్లి శ్రీహరిరావు (ఎన్‌టీఆర్ జిల్లా గొల్లపూడి) శనివారం రూ.50,001 విరాళం అందజేశారు.

డెల్టాలకు 11 వేల క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 11 వేల క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,350, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.85 అడుగులుగా నమోదైంది.

న్యూస్‌రీల్

పంటల పెట్టుబడిపై ప్రతిపాదనలు



ఆర్‌డీఓ నరసింహులు

సీటీఆర్‌ఐ(రాజమహేంద్రవరం): వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వివిధ పంటల పెట్టుబడి ధరలపై (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) రాష్ట్ర స్థాయి కమిటీకి ప్రతిపాదనలు అందిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌ఓ) జి.నరసింహులు తెలిపారు. ఈ ధరల నిర్ణయంపై జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ఆధ్వర్యాన శనివారం నిర్వహించారు. ఇందులో కన్వీనర్, డీసీసీబీ సీఈఓ ఆర్‌వీ నరసింహారావు, నాబార్డ్ డీడీఎం వై.స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి, ఎల్‌డీఎం ప్రసాద్, డీజీఎం ఎం.శ్రీధర్ చౌదరి, నోడల్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో నిర్ణయించిన ఆయా పంటల పెట్టుబడి ధరలను డీఆర్‌ఓ వివరించారు. వరికి రూ.38 వేల నుంచి రూ.45 వేలు, మొక్కజొన్న రూ.38 వేల నుంచి రూ.42 వేలకు, చెరకు రూ.66 వేల నుంచి రూ.80 వేలకు, మిర్చి రూ.50 వేల నుంచి రూ.88 వేలకు, అరటి రూ.65 వేల నుంచి రూ.1.20 లక్షలకు, కొబ్బరి రూ.44 వేల నుంచి రూ.47 వేలకు, ఆయిల్‌పామ్, పసుపు రూ.58 వేల నుంచి రూ.63 వేలు, నర్సరీలకు రూ.18 లక్షల నుంచి రూ.30 లక్షల వరకూ కమిటీ ధరలు నిర్ణయించిందని వివరించారు. మూలధన పెట్టుబడి రుణాలుగా గేదెల కొనుగోలుకు రూ.40 వేల నుంచి రూ.45 వేలు, ఆవులకు రూ.30 వేల నుంచి రూ.35 వేలు, గొర్రెల యూనిట్‌కు రూ.38 వేల నుంచి రూ.42 వేలకు, చేపలు, రొయ్యల పెంపకానికి రూ.1.75 లక్షల నుంచి రూ.5.50 లక్షలకు పెట్టుబడి నిర్ణయించామని తెలిపారు.

విభిన్న రంగాల్లో జాతీయ పురస్కారాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మీపార్వతి తదితరులు

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): విభిన్న రంగాల్లోని ప్రతిభావంతులకు జాతీయ పురస్కారాలు అందజేయడం అభినందనీయమని రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనడానికి శనివారం రాజమహేంద్రవరం వచ్చిన ఆమె.. ఈ నెల 12న విజయవాడలో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించనున్న స్వామి వివేకానంద జయంతి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకుడు అద్దంకి రాజాయోనా మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన విభిన్న రంగాల్లోని 25 మంది ప్రతిభావంతులకు సంఘమిత్ర పేరుతో జాతీయ పురస్కారాలు అందించనున్నామన్నారు. శ్రీశ్రీ అంతర్జాతీయ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో లక్ష్మీపార్వతి, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా, మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మేడపాటి వెంకట్, మీడియా అకాడమీ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాల గంగాధర్ తిలక్, పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

- సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం
- మళ్లీ జగనే సీఎం అంటూ హోరెత్తిన నినాదాలు
- ఆలోచింపజేసిన నేతల ప్రసంగాలు

పెద్దాపురం.. జనసాగరం



పెద్దాపురం సామాజిక సాధికార బస్సు యాత్ర, సభకు పోటెత్తిన జనంలో ఓ భాగం



సభలో ప్రసంగిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించిన వేళ.. పెద్దాపురం పట్టణం జనసాగరాన్ని తలపించింది. అట్టడుగు వర్గాల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేందుకు నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పడుతున్న తపనకు ప్రతిఫలమా అన్నట్టు.. ఈ యాత్ర, సభకు ఆయా వర్గాలతో పాటు ఆయన అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యాన జరిగిన ఈ బస్సు యాత్రకు నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుంచి వైఎస్సార్ సీపీ జెండాలతో జనం తరలి వచ్చారు. దీంతో పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో అటు జగ్గంపేట.. ఇటు కాకినాడ రోడ్లు కిక్కిరిసిపోయాయి. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకూ ప్రజలు కదలకుండా ప్రజాప్రతినిధుల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. ఈ సభలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు సీఎం జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం చేపడుతున్న సంక్షేమాన్ని గణాంకాలతో సహా వివరించడం ఆకట్టుకుంది. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి పాలన మధ్య వ్యత్యాసాన్ని సోదాహరణంగా వివరించినప్పుడు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

భారీ బైక్ ర్యాలీ

సాధికార బస్సు యాత్ర కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు తొలుత పెద్దాపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే మున్సిపల్ సెంటర్ సందడిగా మారింది. మూడు వైపులా భారీ ముఖద్వారాలు, స్వాగత హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, జెండాలతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం కనిపించింది. అక్కడి నుంచి దవులూరి దొరబాబు వెంట రాగా మున్సిపల్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా బస్సు యాత్రకు ఎస్సీ, బీసీ, మైనార్టీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేరింతలు కొడుతూ, జై జగన్ నినాదాలతో ఉరకలెత్తారు. జగన్ చిత్రపటాలతో కూడిన ఫేస్‌మాస్క్‌లు, బనియన్లు ధరించి పార్టీ నేతలు, మహిళలు వైఎస్సార్ సీపీ జెండాలతో నృత్యాలు చేశారు. డప్పు వాయిద్యాలు, గారడీ నృత్యాలు, తప్పెటగుళ్లతో సందడి చేశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడంతో పార్టీ నేతలు, శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

నవ్వులు పంచిన దవులూరి పిట్టకథ

దవులూరి దొరబాబు చెప్పిన పిట్ట కథ సభలో నవ్వులు పూయించింది. ఆ కథ ఇదీ.. 'వెనకటికి ఓ అత్త దబ్బనం కనిపించకుండా పోతే అది దొరికితే దేవుడికి కేజీ స్వీటు ఇస్తానని మొక్కుకుంటుంది. ఇది తెలిసిన కోడలు పది రూపాయలు పెడితే వచ్చే దబ్బనం కోసం రూ.500 స్వీటు ఇస్తానని మొక్కుతావా? అని ప్రశ్నిస్తుంది. ముందు దబ్బనం దొరికితే దేవుడి మొక్కు గురించి తరువాత ఆలోచిస్తాను' అన్న అత్త మాదిరిగా చంద్రబాబు తీరు ఉంటుందని దొరబాబు అనడంతో సభలో ఒక్కసారిగా నవ్వులు విరిశాయి. దొరబాబుతో చేతులు పైకి ఎత్తించి, జనానికి దండం పెట్టించిన జూపూడి.. దొరబాబుకు ఓటేయమని తాను చెప్పనంటూనే, ఆయనను మీ ప్రాపర్టీగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. మన కోసం ఎంతో చేస్తున్న జగన్‌కు మద్దతుగా మీరందరూ రెండు చేతులూ పైకెత్తి చప్పట్లు కొట్టాలని కోరగానే.. కుర్చీల్లో ఉన్న మహిళలు ఒక్కసారిగా పైకి లేచి, చప్పట్లతో మద్దతు ప్రకటించారు. దీంతో సభాప్రాంగణం హోరెత్తిపోయింది.

సింగిల్‌గా పోటీ చేయగలరా?



చంద్రబాబు రాజకీయం జీవితమంతా కుట్రలే. 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే ఆ వ్యక్తి 175 సీట్లలో సింగిల్‌గా పోటీ చేయగలరా? చంద్రబాబును సీఎం చేయటం కోసం పవన్ జీవితమంతా కష్టపడుతూనే ఉంటాడు. జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచితే ఏ ఒక్క పచ్చ మీడియా చూపించలేదు. కానీ పక్క రాష్ట్రంలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు చేస్తే సంబరపడిపోతూ ప్రచారం చేస్తున్నారు.

– నందిగం సురేష్, ఎంపీ, బాపట్ల

ప్రజాస్వామాన్ని అవహేళన చేయడం కాదా?



ఆర్భాటాలకు పోయే మోదీ, సినీ హీరో పవన్ కల్యాణ్ కావాలా? ఎదిగేకొద్దీ నిరాడంబరంగా ఒదిగి ఉండే జగన్ కావాలా? మనమే ఆలోచించాలి. 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీకి వస్తాండంట? ఇది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయటం కాదా? సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఇంగ్లిషు చదువులు చెప్పిస్తుంటే తెలుగు భాష కనుమరుగైపోతుందని చంద్రబాబు, ఇతర నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లడం చూస్తే పేదలు బాగుపడటం వారికి ఇష్టం లేదనేది అర్థమవుతోంది. పేదలు పెద్ద చదువులు చదువుకుంటే పెద్దలకు పాలేరులు ఉండరని, బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత స్థానాలకు వెళ్లిపోతారనే ఇంగ్లిషు చదువులపై కుట్రలు చేశారు.

– జూపూడి ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్

గుర్తుండే ఒక్క పనైనా చేశారా?



గుర్తుండే ఒక్క కార్యక్రమమైనా చంద్రబాబు చేశారా? మా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చామని గర్వంగా చెప్పగలుగుతున్నాం. కానీ టీడీపీ అలా చెప్పగలదా? గత ప్రభుత్వంలో నాయకుల చుట్టూ ప్రజలు తిరిగేవాళ్లు. నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజల చుట్టూ నాయకులు తిరిగే పరిస్థితి వచ్చింది.

– అదీప్‌రాజు, ఎమ్మెల్యే, పెందుర్తి

ప్రజల కోసం తపిస్తున్నారు



ప్రజలందరూ బాగుండాలనే తపనతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్. గతంలో ప్రభుత్వాలంటే ప్రజలకు నమ్మకం ఉండేది కాదు. జనాన్ని కేవలం ఓటర్ల కింద చూసేవారు. కానీ, నేడు జగనన్న రాగానే అదే ప్రజల్లో మార్పు వచ్చింది.

– వంగా గీత, ఎంపీ, కాకినాడ

మంచి మార్పు వచ్చింది



గతంలో అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రజలను పట్టించుకోకుండా వదిలేశారు. అప్పట్లో ఒకసారి గెలిస్తే మళ్లీ ఐదేళ్ల వరకూ ప్రజల మొహం కూడా చూడని నాయకుల ప్రభుత్వం ఉండేది. ఇప్పుడు మంచి మార్పు వచ్చింది. ప్రజల జీవితాలు, చదువులు బాగుండాలి, మంచి వైద్యం అందాలని భావించిన ఒకే ఒక్క నేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి. ఇప్పుడు ఆయన తనయుడు సీఎం జగన్ పదడుగులు ముందుకు వేశారు.

– కురసాల కన్నబాబు, ఎమ్మెల్యే, కాకినాడ రూరల్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు

అంతా ఒకే కాలనీ



గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు అంటూ కాలనీలు ఉండేవి. సీఎంగా జగన్ వచ్చాక అందరిదీ ఒకటే కాలనీ అయ్యింది. అన్ని పథకాలూ ప్రజల వద్దకే వచ్చి అందుతున్నాయి. పథకాల అమలులో ఎవరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నారా? ఎవరి సిఫాసులైనా ఉన్నాయా? (దీనికి లేదంటూ ప్రజలు చేతులెత్తి ప్రతిస్పందించారు)

– దవులూరి దొరబాబు, చైర్మన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్

నిజమైన ప్రజా నాయకుడు సీఎం జగన్



హుకుంపేటలో లబ్ధిదారుకు పింఛను అందిస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు



పేదవాడి ఇంట పెద్దకొడుకు జగనన్న వర్ధిల్లాలంటూ నినదిస్తున్న వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులు

- మంత్రి చెల్లుబోయిన వేణు
- హుకుంపేటలో వేడుకగా వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం
- భారీగా తరలివచ్చిన లబ్ధిదారులు

రాజమహేంద్రవరం రూరల్: ప్రతి పేదవాడి ఇంటికి పెద్ద కొడుకులా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజమైన ప్రజానాయకుడని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. హుకుంపేటలో డీమార్ట్ పక్కన గ్రౌండ్‌లో శనివారం జరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం జగన్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్‌ను రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఎవరైనా మృతి చెందితేనే కొత్తవారికి పింఛను వచ్చేదని, అది జిల్లాలో సంవత్సరానికి రూ.10.80 కోట్లు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు. నేడు ఒక్క రాజమహేంద్రవరం రూరల్ మండలంలోనే 20,141 మందికి రూ.6.64 కోట్ల పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజాసంక్షేమానికి పాటు పడుతున్న వైఎస్సార్ సీపీని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని కోరారు. రూరల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని లబ్ధిదారులను, వారి కుటుంబ సభ్యులను కోరారు. అనంతరం లబ్ధిదారులకు పింఛను నగదును మంత్రి వేణు పంపిణీ చేశారు. పింఛను పెంచినందుకు కృతజ్ఞతగా లబ్ధిదారుల సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి మంత్రి చేతుల మీదుగా క్షీరాభిషేకం నిర్వహించారు. పేదవాడి ఇంట పెద్దకొడుకు జగనన్న అని వేణు అనగా.. వర్ధిల్లు అంటూ లబ్ధిదారులు పెద్దపెట్టున నినదించారు. తొలుత మంత్రి వేణు వస్తూనే లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో మమేకమయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, రూరల్ నియోజకవర్గ పరిశీలకుడు పీకే రావు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి కేఎన్ జ్యోతి, ఎంపీడీఓ డి.శ్రీనివాసరావు, తహసీల్దార్ పైడి చిన్నారావు, రాష్ట్ర ఖాదీ బోర్డ్ వైస్ చైర్‌పర్సన్ పిల్లి నిర్మల, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు (అను), మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సాధికార యాత్రకు సర్వం సిద్ధం

- నేడు బూరుగుపూడి గేటు వద్ద సామాజిక సాధికార బస్సు యాత్ర
- వేలాదిగా తరలిరానున్న జనం



బస్సు యాత్ర జరిగే బూరుగుపూడి గేటు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జక్కంపూడి గణేష్

రాజానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారంజక పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన మేలును వివరించేందుకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఆదివారం రాజానగరం నియోజకవర్గంలో జరగనుంది. కోరుకొండ మండలం బూరుగుపూడి గేటు వద్ద జరిగే బస్సు యాత్ర, బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యాన ఏర్పాట్లు పూర్తయ్యాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంకి వచ్చిన తరువాత వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేస్తోంది. ఈ పథకాలతో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఆర్థిక అభ్యున్నతికి బాటలు పడుతున్నాయి. అంతే కాకుండా ఆ వర్గానికి అధికారాన్ని చేరువ చేయడంలో భాగంగా మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు వివిధ నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారు. మునుపెన్నడూ చూడని విధంగా సీఎం జగన్ పాలనలో ఆయా వర్గాలకు చేకూరిన ప్రయోజనాలను వివరించి, వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ఈ యాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సామాజిక సాధికార బస్సు యాత్ర రాజమహేంద్రవరం సమీపంలోని గైట్ కళాశాల, రాజానగరం మీదుగా బూరుగుపూడి గేటు వద్దకు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు చేరుకోనుంది. ఇందులో పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారు. వారు ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు అనువైన సభా స్థలం, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శనివారం పరిశీలించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ వారం రోజులుగా నియోజకవర్గంలో గ్రామ గ్రామానా విస్తృతంగా పర్యటిస్తూ, యాత్ర విజయవంతానికి పార్టీ శ్రేణులను చైతన్యపరిచారు.

విస్తృతంగా ఏర్పాట్లు

సాధికార బస్సు యాత్ర నేపథ్యంలో బూరుగుపూడి సెంటర్ వైఎస్సార్ సీపీ జెండాలతో కళకళలాడుతోంది. రాజానగరం, కోరుకొండ, రాజమహేంద్రవరం మార్గాలతో పాటు కాకుండా సభా ప్రాంగణమంతా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతాలు నూతన శోభను సంతరించుకున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతూ పార్టీ స్థానిక నాయకులు, అభిమానులు బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు అవసరమైన సన్నాహాల్లో పార్టీ మండల కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఇతర క్యాడర్ తలమునకలుగా ఉన్నారు.

రూ.2,300 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి



గతంలో ఎన్నడూ లేనంతగా గడచిన నాలుగున్నరేళ్లలో రూ.2,300 కోట్లతో నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి పనులు జరిగాయి. సంక్షేమ పథకాల ద్వారా రూ.1,142 కోట్లు, అభివృద్ధి పథకాలకు రూ.1,158 కోట్లు ఖర్చు చేశాం. ముఖ్యంగా ప్రభుత్వ పరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేశారు. వారికి చేసిన మేలును ఈ సాధికార యాత్రలో వివరిస్తాం. గతంలో ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా పూర్తి విస్మరించారు. మా ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తోంది.

– జక్కంపూడి రాజా, ఎమ్మెల్యే, రాజానగరం

ధర్మం, ధర్మసూక్ష్మం వేర్వేరు



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ధర్మం, ధర్మసూక్ష్మం విభిన్న అంశాలని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. హిందూ సమాజంలో ఆయన చేస్తున్న శ్రీరామాయణ ప్రవచనం శనివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వాలి వధలోని ధర్మ సూక్ష్మాలను ఆయన వివరించారు. అందరికీ పైకి కనపడే ధర్మం వేరు, అంతర్లీనంగా ఉన్న ధర్మసూక్ష్మం వేరని, దీనిని అందరూ అవగాహన చేసుకోలేరని వాలిని ఉద్దేశించి రాముడు అన్నారన్నారు. 'నీవు శమదమాది ధర్మ లక్షణాలు కలవాడివని అనుకున్నాను. కానీ ధర్మం ముసుగు వేసుకున్న అధర్మపరుడివి. నీకు ఎటువంటి అపకారం చేయని, ఎన్నడూ అవమానించని నన్ను ఎందుకు దండిస్తున్నావు? దశరథుని వంటి మహానుభావుడి కడుపున ఎలా పుట్టావు?' అంటూ వాలి తీవ్ర స్వరంతో రాముడిని నిందిస్తాడు. ఈ సందర్భంగా వాలికి ఎందుకు దండన విధించాల్సి వచ్చిందో రాముడు స్పష్టంగా వివరించాడని సామవేదం చెప్పారు. 'నీవు నీ తమ్ముని వెళ్లగొట్టి ఆయన భార్యను చేపట్టడం ధర్మశాస్త్ర ప్రకారం తీవ్రమైన నేరం. దానికి మరణదండనే తగిన శిక్ష అని శాస్త్రం చెబుతోంది. వన్యమృగాలను వల పన్ని, గోతులు తవ్వి, చెట్టు చాటు నుంచి చంపడం తప్పు కాదు. తప్పు చేసిన వాడిని దండించకపోతే ఆ పాపం రాజుకు, రాజప్రతినిధికి తగులుతుంది. దండనకు శిక్ష విధించిన రాజు, శిక్ష అనుభవించిన అపరాధి ఉత్తమ లోకాలు పొందుతారు' అని వాలికి రాముడు చెబుతాడు. వానర న్యాయం ప్రకారం భర్త మరణించిన స్త్రీని సుగ్రీవుడు చేపట్టడం దోషం కాదని, కానీ సుగ్రీవుడు జీవించి ఉండగానే అతడి భార్యను వాలి చేపట్టడం పాపమని సామవేదం వివరించారు. 'వర్షాకాలం ముగిశాక సీతాన్వేషణ సాగించాలని సుగ్రీవునకు రాముడు చెబుతాడు. నలుదిక్కులా అశేష వానర సైన్యం కోసం పరివారాన్ని పంపిన సుగ్రీవుడు లౌకిక భోగాల్లో మునిగిపోయాడు. అతడికి లక్ష్మణుని ద్వారా రాముడు హెచ్చరిక పంపుతాడు' అని చెప్పారు. రాముడు శాంత స్వభావం కలవాడే కానీ ధర్మహాని జరుగుతూంటే కోపాన్ని తెచ్చుకుంటాడని, కోపం రావడం వేరు, తెచ్చుకోవడం వేరని సామవేదం అన్నారు.

పూల పరిమళాలు.. సాంస్కృతిక సౌరభాలు



జ్యోతిప్రజ్వలన చేసి యానాం ప్రజా ఉత్సవాలను ప్రారంభిస్తున్న మల్లాడి కృష్ణారావు



ఆహూతులను ఆకట్టుకుంటున్న పుష్పాలు



నృత్యం చేస్తున్న కళాకారులు

- అట్టహాసంగా ప్రజా ఉత్సవాలు
- అలరించిన ఫలపుష్ప ప్రదర్శన

యానాం: పూల పరిమళాలు.. పచ్చని మొక్కలు.. సాంస్కృతిక సౌరభాలు వెరసి ఫలపుష్ప ప్రదర్శన జన రంజకంగా సాగింది. పుదుచ్చేరి ప్రభుత్వ పర్యాటక, వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శని వారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే 20వ యానాం ప్రజా ఉత్సవాలు, 22వ ఫలపుష్ప ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటైన వేదికపై ముం దుగా ఈ ఉత్సవాలను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతి నిధి మల్లాడి కృష్ణారావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారం భించగా ఆర్ఏఓ మునిస్వామి, ఎస్పీ రఘునాయగం పాల్గొన్నారు. అనంతరం మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించడంతోపాటు ప్రజలకు వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో గత 20 ఏళ్లుగా ప్రజా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఉద్యాన రంగానికి ప్రాధాన్యం కల్పించాలని ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ రెండు కార్యక్రమాలు భవిష్య త్తులో కొనసాగాలని, యానాంను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉం దన్నారు.

అలరించిన నృత్యాలు

ప్రజా ఉత్సవాల్లో భాగంగా లింగిడి లింగిడి, రేలారే ఫేమ్ సింగర్ రఘు బృందంచే జానపద గీతాలు, నాట్యాచార్య కృష్ణకుమార్ శిష్యులచే శాస్త్రీయ కూచి పూడి నృత్యం, సంబల్‌పూర్ ఒడిశా క్లాసికల్ డ్యాన్స్, హైకా అడ్వంచర్ ట్రూప్ జానపద నృత్య ప్రదర్శన ఆక ట్టుకుంది. అలాగే ఫలపుష్ప ప్రదర్శనలో వందలాది పుష్పజాతి మొక్కలను, కూరగాయలు, పండ్లను ప్రద ర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ డీడీ శివసు బ్రహ్మణ్యన్ తదితరులు పాల్గొన్నారు.

హాజరుకాని ఎమ్మెల్యే

ఇదిలా ఉంటే యానాం ప్రజా ఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శనకు ప్రజా ప్రతినిధి హోదాలో ఎమ్మెల్యే గొల్లప ల్లి శ్రీనివాస్‌అశోక్ హాజరు కాకపోవడం చర్చనీయాం శమైంది. ప్రజా ఉత్సవాల స్థానంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిద్దామని అధికారులకు తాను చెప్పినప్పటికీ ఏకపక్షంగా వ్యవహరించారనే ఉద్దేశంతో ఎమ్మెల్యే అశోక్ హాజరు కాలేదని తెలిసింది.

అందుబాటు ధరలతో 'వైనాట్'కు మన్ననలు



అల్లవరంలో వైనాట్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న హేమసుందర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వినియోగదారులకు అందు బాటు ధరలతో ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు అంది స్తూ, వాటికి నిబద్ధతతో కూడిన సర్వీసును ఇస్తున్న వైనాట్ ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లయన్సెస్ ప్రజల మన్ననలు పొందుతుందని వైనాట్ ఎలక్ట్రానిక్స్ మాల్గా వైనాట్-హెవెల్స్ ఇండియా లిమిటెడ్ లాయడ్ స్టేట్ హెడ్ (ఏపీ), డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.హేమ సుందర్ అన్నారు. శనివారం అల్లవరం మండలం కోడూరుపాడులో వైనాట్ షోరూమ్‌ను ఆయన ప్రారం భించారు. సేల్స్ విభాగాన్ని ఐఎఫ్‌బీ ఇండస్ట్రీస్ లిమి టెడ్ హోమ్ అప్లయన్సెస్ విభాగం బిజినెస్ హెడ్ డీకే అరుణ్‌కుమార్ ప్రారంభించారు. హేమసుందర్ మాట్లాడుతూ సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ఉభయగోదావరి జిల్లాలు, విశాఖలో 29 షోరూమ్ లను ఏర్పాటు చేసి అన్నిరకాల గృహోపకరణాలు ఒకేచోట అందిస్తున్నామన్నారు. తక్కువ ధరలతో పాటు ప్రత్యేక ఆఫర్లు, బంపర్ డ్రాలు, విదేశీ ట్రిప్ వం టి ఎన్నో ఆఫర్లను కల్పించడం అభినందనీయమన్నారు. షోరూమ్ అధినేత జుజ్జవరపు రాయుడు మాట్లాడుతూ ప్రముఖ బ్రాండ్లైన ఎల్జీ, శామ్‌సంగ్, సోనీ, వీడియోకాన్, బ్లూస్టార్, వర్ల్‌పూల్, ఐఎఫ్‌బీ, డైకిన్ తదితర కంపెనీల ఉత్పత్తులు అందుబాటు ధర లలో ప్రత్యేక రాయితీలతో ఇస్తున్నామన్నారు. హాయర్ బ్రాంచ్ మేనేజర్ సుధీర్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ యుగంధర్, ఇతర కంపెనీల బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న బైక్

ఒకరి మృతి, అపస్మారక స్థితిలో మహిళ



అపస్మారక స్థితిలో పడిపోయిన భారతి

గండేపల్లి: బైక్‌పై అతివేగంగా వచ్చి కార్లను ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందగా, ఓ మహిళ అపస్మారక స్థితికి చేరుకుంది. గండేపల్లి ఎస్సై ఎస్.రామ కృష్ణ కథనం ప్రకారం.. కాకినాడకు చెం దిన చింతా ఆదినారాయణ (30), భారతిలు అక్కడి నుంచి రాజమహేం ద్రవరానికి శనివారం సాయంత్రం మోటారు సైకిల్‌పై బయలు దేరారు. వీరు రామేశంపేట ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి వచ్చేసరికి ఎదు రుగా వస్తున్న కారును, ఆ వెనకే వస్తున్న మరో కారును ఢీకొని రోడ్డుపై పడిపోయారు. ఈ నేపథ్యంలో మోటార్ సైకిల్ వెనుకే వస్తున్న కారు వీరిని ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో ఆదినారాయణ అక్కడిక్క డే మృతి చెందగా, భారతి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. సంఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రురా లిని 108 అంబులెన్స్‌లో పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమి త్తం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు. ఆదినారాయణ మృతదేహా న్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

వెల్డింగ్ చేస్తుండగా రేగిన మంటలు

వ్యక్తి సజీవ దహనం, బోటు దగ్ధం



కాలిపోతున్న బోటు

యానాం: నియోజకవర్గ శివారు గ్రామం దరియాలతిప్ప వద్ద గోదావ రిలో శనివారం బోటు దగ్ధమైన ఘట నలో ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం .. రిలయన్స్ సంస్థ చమురు వెలికితీత కార్యకలాపాల్లో పాల్గొంటూ కాపలా ఉండే విధంగా ఆ సంస్థతో కాంట్రాక్టు పద్ధతిలో భైరవపాలేనికి చెందిన కామాడి నాగేశ్వరరావు బోటును కొం తకాలంగా నడుపుతున్నారు. ఈ బోటుపై నాగేశ్వరరావు సోదరుడు, అదే గ్రామానికి చెందిన కామాడి గం గాద్రి (40) ఉంటున్నాడు. 15 రోజుల కొకసారి ఒడ్డుకు చేరుకుని నిత్యావస రాలు, డీజిల్ కొనుగోలు చేసుకుని వెళుతుంటాడు. ఈ నేపథ్యంలో శని వారం బోటు ఒడ్డుకు తీసుకువచ్చి వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు రేగాయి. దీంతో బోటు ఇంజిన్‌లో సైతం డీజిల్ ఎక్కు వగా ఉండటంతో మంటలు ఎగిసిప డ్డాయి. వీటిని ఆర్పేందుకు గంగాద్రి వెళ్లడంతో ఆ మంటలు ఎగిసిపడి అతను సజీవ దహనమయ్యాడు. గం గాద్రికి ఇద్దరు సంతానం. యానాం అగ్నిమాపకదళ సిబ్బంది వచ్చి మంట లను అదుపులోకి తీసుకు రావడానికి ప్రయత్నించినా బోటు పూర్తిగా కాలిపో యింది. అనంతరం గంగాద్రి మృతదే హాన్ని వెలికితీసి జీజీహెచ్‌లోని మార్చు రీకి తరలించారు.

తెలుగు.. మనకు వెలుగు



తెలుగు భాషా సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బాల సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ



నారాయణభట్టు వేదికపై కవులకు సత్కారం

- భాషకు పూర్వవైభవం తెద్దాం
- ఇంటి నుంచే చైతన్యం తీసుకొద్దాం
- అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తలు

రాజానగరం: అమ్మతో అనుబంధం.. తెలుగు భాషతో బంధం ఎన్నటికీ విడదీయలేనిది.. మాతృ భాష తియ్యదనం, తెలుగు జాతి గొప్పదనం విశి ష్టమైంది.. అందుకే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని ఏనాడో కీర్తించబడింది. అలాంటి తెలుగు, పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో దూరమవుతున్న వేళ.. అమ్మ భాష గొప్పదనాన్ని పరిరక్షించేందుకు ఎందరో శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్ర సారస్వత పరి షత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసం స్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరా జు)ల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు వైభవంగా జరుగుతున్నాయి. రాజరాజనరేంద్రుడు, ఆదికవి నన్నయ, నారాయణభట్టు పేరిట ఏర్పాటైన వేదిక లపై నుంచి ఛత్తీస్‌ఘడ్, మిజోరం గవర్నర్లు విశ్వ భూషణ్ హరిచందన్, కంభంపాటి హరిబాబు, విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సర స్వతి, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ప్రముఖ సినీ రచయితలు విజయేంద్రప్రసాద్, తనికెళ్ల భరణి ఇలా ఎందరో ప్రముఖులు తెలుగు భాష ప్రాధాన్యాన్ని, అవసరాన్ని, ఆవశ్యకతను తెలియ జేస్తూ ప్రసంగించారు. సృష్టిలో భాషలెన్ని ఉన్నా, తెలుగుకు ఉన్న విశిష్టత, మాధుర్యం, అక్షరాల అల్లిక, పదాల పలకరింపులు మరే ఇతర భాషల్లో లేవంటూ కీర్తించారు. మాతృ భాషను మరుగున పరిచేలా ఏర్పడుతున్న ప్రస్తుత పరిస్థితులకు అం దరూ కారకులేనంటూనే 'మమ్మీ, డాడీ..' అనే ఆం గ్ల పదాల పలకరింపులతో పులకరించిపోతున్న తల్లిదండ్రులు ప్రధాన కారకులనే విషయాన్ని తేటతెల్లం చేశారు. మన భాషకు పూర్వ వైభవం రావాలంటే అది తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, తమ పిల్లలకు ఉగ్గుపాలతో పదాలను పలకడం నేర్పి న విధంగానే తెలుగు భాషను ప్రతి ఇంటా పల కాలని సూచించారు. సాహిత్యంలో ఒక ప్రత్యేక తను చూపించే తెలుగులో బాలల సాహిత్యాన్ని ప్రోత్సహించాలని ఎందరో కవులు, రచయితలు భావించారు. ఇందుకు అనువుగా పుస్తక ప్రచుర ణలు జరగాలని, పాఠ్యాంశాల్లోనూ మార్పులు తీసుకు రావాలన్నారు. పూర్వీకులు వాడిన విధంగా పెద్దబాల శిక్ష కూడా ఎంతో అవసరమని, అవి నేడు ఎక్కడా కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ భాష ప్రతిష్ట మన చేతుల్లోనే ఉందని, తమ కెందుకులే అని నిశ్చేష్టులై చూస్తుంటే ప్రాచీన భాష కాలగమనంలో కనుమరుగుకాక తప్పదంటూ ఈ మహాసభలలో వేదికలపై నుంచి తెలుగు వారిని జాగృతం చేసే ప్రయత్నం చేశారు.

ఇంటి నుంచే చైతన్యం



ఇటువంటి సభలు, సదస్సులతో ఎంతో ప్రయోజనం ఉంటుంది. అందుకు మనం కూడా కొంత ప్రయత్నం చేస్తేనే మార్పు వస్తుం ది. తెలుగు వారి ప్రతి ఇంట్లో వాడుక భాషగా తెలుగు కచ్చితం గా ఉండాలి. గతంలో తాత, నాన్నమ్మలు పెద్ద బాలశిక్ష, చిన బాలశిక్షలతో అన్నీ నేర్పేవారు. ఇప్పుడు అవేమీ లేవు. ఇప్పుడు అంతా ఏ ఫర్ యాపిల్, బీ ఫర్ బ్యాట్ అయిపోయింది. అది మార్చాలంటే ఇంట్లో నుంచే చైతన్యం రావాలి.

–ఈవీఎస్ఎన్ మురళీధరరావు, విశ్రాంత ఆచార్యుడు, తెలంగాణ

మక్కువ పెంచాలి



తెలుగు భాష పట్ల పిల్లలకు మక్కువ పెంచాలి. ఇంట్లో పెద్దలు తెలుగులో మాట్లాడుతూ ఉంటే పిల్లలకు కూడా భాష వస్తుంది. అవగాహన పెరు గుతుంది. తల్లిదండ్రులకు ఎన్ని భాషలొచ్చినా, ఇంటి వరకూ మాతృభాషలోనే మాట్లాడాలి. అప్పుడప్పుడు పిల్లలతో తెలుగు పేపర్లు, కథల పుస్తకాలు చదివించి, మాట్లాడిస్తే, తెలుగుపై వారు మక్కువ పెంచుకుంటారు.

–తపస్విపంతుల వెంకటేశ్వరరావు, తెలుగు పండితుడు, విజయవాడ

మన సంస్కృతికి దూరం చేయొద్దు



ప్రాశ్చాత్య సంస్కృతి కారణంగా చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను మమ్మీ, డాడీల కల్చ ర్‌తో తెలుగు సంస్కృతికి దూరం చేస్తున్నారు. ఇటువంటి సభలు నిర్వహించడంతో విద్యార్థుల్లో మాతృ భాషపై అవగాహన ఏర్పడడానికి, తల్లిదం డ్రులలో మార్పు రావడానికి అవకాశం కలుగుతుం ది. ఇంగ్లిష్ నేర్చుకోవడం మంచిదే కానీ, ఇంట్లో కూడా మాట్లాడుతూ పోతే మాతృభాష ఏమవుతుం దనే విషయాన్ని గ్రహించాలి.

–జి.నాగేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయుడు, ఉన్నత పాఠశాల, గండేపల్లి

మారాలి.. మార్పు రావాలి



ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు వాడు బతికేయగలుగుతు న్నాడు. ఎందుకంటే తెలుగు వారు ఎంతో మేథో సంపన్నులు. బతుకుదెరువు కోసం ఆంగ్ల భాషపై పట్టు సాధించాలనే తపనతో మాతృభాషకు అన్యాయం చేస్తున్నామనే విషయాన్ని గుర్తించలేక పోతున్నారు. దీనివల్ల తెలుగు వాడకం తగ్గిపోతుం ది. ఇది మారాలి, మార్పు రావాలంటే ప్రధానంగా తల్లిదండ్రుల్లో చైతన్యం నిండాలి.

–కె.మంగాదేవి, ఉపాధ్యాయిని, తాళ్లూరు ప్రాథమికోన్నత పాఠశాల, తుని

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ One Sitting, 10th, Inter, Degree, B.Tech., (All Groups) Diploma, I.T.I., భీమవరం, కాంటాక్ట్ : 96669 63197, 96425 75794. [P-772864]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2327]

TUTUIONS

■ ఇంటర్, డిప్లొమా, బి.టెక్, Maths, ఆల్ సబ్జెక్ట్స్ ట్యూషన్స్ (100% పాస్ స్పెషల్ బ్యాచ్) E-CET, EAMCET, NEET, JEEE, స్పోకెన్ ఇంగ్లీష్, బి.టెక్ అకాడమి, రాజమండ్రి ✆ : 92472 46181 [R-221]

Real Estate

■ 2 B/R Luxury Indp. Floor Behind KLM Shopping Mall, Tilak Road Rajamundary. Contact : 93937 43734 [V-11475]

FLAT FOR SALE

■ Ready to Occupy 3 BHK flat for sale, besides D.Mart, Turangi, Kakinada. Contract No.: 98484 72820, 98483 05299 [R-213]

■ కాకినాడ మాధవపట్నం జగన్మాత ప్రశాంత ఆశ్రమం దగ్గర N/F రెండు 140 గ॥లలో బిల్డింగ్స్ కట్టి ఇవ్వబడును. & సాయిబాబా గుడి వద్ద S/E కార్నర్‌లో 130 గ॥లు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అవుతున్నది. ఫోన్: 73372 75557 [V-2293]

HOUSE FOR SALE

■ కాకినాడ డి.మార్ట్ దగ్గరలో 490 చ॥గ॥ వెస్ట్ ఫేసింగ్ స్థలం, రామేశ్వరం కొత్తూరు దగ్గర 2 ఈస్ట్ ఫేసింగ్ బిల్డింగ్స్ తూరంగి అయ్యప్ప స్వామి గుడి దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకం ✆ : 95500 58067 [R-210]

SITE FOR SALE

■ రాజమండ్రి కోలమూరు పంచాయతీ పరిధిలో HCDC Layout నందు E/S Facing గల 245 గజములు స్థలము అమ్మకము. ✆ : 99853 34527 [R-1184311]

■ రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయకుడిగుడి దగ్గర MIG లో, 266 చ.గ. S/F స్థలం అమ్మబడును. కాంటాక్ట్ ✆ : 99510 20883 (నో బ్రోకర్స్) [R-1184310]

■ కాకినాడ, చీడిగ, గుడాలవారి రోడ్‌లో 164 చ॥గజాలు (28x53) ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్: 94937 07906 [V-2335]

PLOT FOR SALE

■ అమలాపురం చల్లపల్లి రూటులో జమిందారి తూము మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న అత్యంత విలువైన 28 సెంట్లు స్థలం అమ్మబడును. సంప్ర : ✆ : 98481 99780 [R-6532]

■ రాజమండ్రి సమీపంలో పుణ్యక్షేత్రం దగ్గర జైన్ సిటీలో 185 గజాలు పార్క్ ఎదురుగా DTCP అప్రూవల్ 63వ నెంబర్ కార్నర్ బిట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 98481 04819 [V-2337]

TO-LET

■ రాజమండ్రి మోరంపూడి జంక్షన్ వద్ద 3rd ఫ్లోర్‌లో 2000 Sq.ft లో A/C, False ceiling, లిఫ్ట్, పార్కింగ్ వసతులతో Office స్పేస్ రెంట్‌కి ఇవ్వబడును. సంప్రదించండి. ✆ : 98832 89999 [R-6530]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6531]

BUSINESS OFFER



■ We are Ready to Invest Long Term Projects All over the world: + 91 8754809650 [HA-7025]

■ 18-28 సం॥ల యువతి యువకులకు RS 49 K స్వల్ప పెట్టుబడి లోకల్‌ఫ్రాంచైజ్‌తో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603 [HA-2583]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషీన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9810515624, 8800496710 [H-42904]

Wanted

■ ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కం॥లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Female/Male) కావలెను. డిగ్రీ 1 సం॥ Exp. జీతం : 12,000-15,000 + ఇన్సెంటివ్. ✆ : 99851 59888 [R-152]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు 35 నుండి 55 సం॥లు వయస్సు గల స్త్రీ కావలెను. ✆ : 86395 44676, 88865 50044 [R-208]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి 4 సం॥ల పాప పనులు చేయుటకు 20 నుండి 45 సం॥లు గల స్త్రీ కావలెను. పెన్షన్ తీసుకునే వారు సంప్రదించవద్దు. ✆ : 86395 44676, 88865 50044 [R-211]

■ కాకినాడ ఇంట్లో ఉంటూ వంటలో అనుభవం బాగా ఉన్న ఆడమనిషి వంటకు కావలెను. వయస్సు 40 లోపు, వసతి, జీతం కలదు. ✆ : 96038 18333 [R-2034]

■ అమ్మా ఓల్డేజ్ హోమ్ & హోమ్‌కేర్ నర్సింగ్‌సర్వీసెస్. వృద్ధులను, పేషెంట్లను వారి ఇంటి వద్దనే ఉంటూ పనిచేయుటకు నర్సులు, ఆయాలు M/F కావలెను. జీతం: 20వేలు వరకు. సంప్ర: 73068 99899 [B-846]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-12597]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899 [H-793676]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221898]

■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Expe. Certified నర్సులు (GNM, B.Sc నర్సింగ్) వారు కావలెను. వ+భో+ జీతం కాల్ / వాట్సాప్ ✆ 98850 25559, 98853 99999 [B-400]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్: 93914 51032 [V-797029]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ వ్యాన్ డ్రైవర్ కావలెను. జీతం: రూ.15,000/- + రూ.3,000/- బేటా. కాకినాడ పరిసర ప్రాంతాలలో నివాసం ఉండే వారు మాత్రమే సంప్రదించండి : శ్రీదేవి హోండా, అథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888. [R-168]

■ Wanted Male Marketing Executives, Qualification Inter / Degree Salary: 10,000/- to 12,000/- Age Limit : 21 to 45years, Working location: Master Minds College, Rajamundry. Contact: 9248733370 [G-4951]

■ Wanted Computer Operator రామేశంపేటలో గల క్రొత్తగా ప్రారంభంఅవుతున్న Xerox cum internet Cafe నందు పనిచేయుటకు Operators కావలెను. MS. Office మరియు Data Entry నందు Experience Candidates కావలెను. రామేశంపేట పెద్దాపురం, చుట్టు ప్రక్కల ప్రాంతం వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. స్త్రీలకు ప్రాధాన్యత Contact No: ✆ : 95504 97737 [R-6535]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.